रजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221 [Price Rs. 5.00 Paise.
రిజిస్ట్రీ సంఖ్య డి - 221 మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. २ | नई दिल्ली | सोमवार | १३ मार्च, १९९५ / २२ फालगुन, १९१६ शक | खंड १० |
| No. 2 | New Delhi | Monday | 13th March, 1995 / 22nd Phalgun, 1916 Saka | Vol. 10 |
| సంఖ్య 2 | న్యూఢిల్లీ | సోమవారము | 13 మార్చి, 1995 / 22 ఫాల్గుణ, 1916 శక | సంపుటము. 10 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

*New Delhi, 21st February, 1995 / 2nd Phalgun, 1916 Saka*

The Translations in Telugu of the following, namely :-

(1) The Indian Stamp Act, 1899 (Act 2 of 1899); (2) The Revenue Recovery Act, 1890, (Act 1 of 1890); (3) The All India Services Act, 1951 (Act 61 of 1951) and (4) The Press Council Act, 1978 (Act 37 of 1978) are hereby published under the authority of the President and shall be deemed to be the Authoritative Texts thereof in Telugu under Clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 21 ఫిబ్రవరి, 1995 / 2 ఫాల్గుణ, 1916 శక*

ఈ క్రింది చట్టములు ; అనగా :---

(1) ది ఇండియన్ స్టాంప్ యాక్టు, 1899 (1899లోని 2వ చట్టము); (2) ది రివెన్యూ రికవరీ యాక్టు, 1890 (1890లోని 1వ చట్టము); (3) ది ఆల్ ఇండియా సర్వీసెస్ యాక్టు, 1951 (1951లోని 61వ చట్టము) మరియు (4) ది ప్రెస్ కౌన్సిల్ యాక్టు, 1978 (1978లోని 37వ చట్టము)ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించబడినది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద, ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ప్రెస్ కౌన్సిలు చట్టము, 1978

(1978 లోని 37వ చట్టము)

(7వ సెప్టెంబరు, 1978)

భారతదేశములో పత్రికా స్వాతంత్ర్యమును పరిరక్షించి, వార్తాపత్రికల మరియు వార్తా సంస్థల ప్రమాణాలను కాపాడుచు, వాటిని మెరుగుపరచు నిమిత్తము ఒక ప్రెస్ కౌన్సిలును స్థాపించుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క ఇరువది తొమ్మిదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయడమైనది:-

## అధ్యాయము - I

## ప్రారంభిక

1. (1) ఈ చట్టమును ప్రెస్ కౌన్సిలు చట్టము, 1978 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు విస్తరణ.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

2. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,— నిర్వచనములు.

(ఎ) "ఛైర్మను" అనగా కౌన్సిలు ఛైర్మను అని అర్థము;

(బి) "కౌన్సిలు" అనగా 4వ పరిచ్ఛేదము స్థాపితమైన భారత ప్రెస్ కౌన్సిలు అని అర్థము;

(సి) "సభ్యుడు" అనగా కౌన్సిలు సభ్యుడని అర్థము. ఈ పదపరిధియందు కౌన్సిలు ఛైర్మను కూడా చేరియుండును;

(డి) "విహిత" అనగా ఈ చట్టము [illegible]బడిన నియమముల ద్వారా విహితపరచిన అని అర్థము;

(ఇ) "సంపాదకుడు" మరియు "వార్తాపత్రి[illegible]" అను పదబంధములు ప్రెస్ మరియు పుస్తకముల రిజిస్ట్రీకరణ చట్టము, 1867లో వరుసగా వాటికి ఈయబడిన అర్థములనే కలిగియుండును, మరియు "శ్రమజీవి పత్రికారు" అను పదబంధమునకు శ్రమజీవి పత్రికారులు మరియు ఇతర వార్తాపత్రిక ఉద్యోగుల (సేవా షరతులు) మరియు వివిధ నిబంధనల చట్టము, 1955లో దానికి ఈయబడిన అర్థమునే కలిగియుండును. 1867 లోని 25వ చట్టము. 1955 లోని 45వ చట్టము.

3. జమ్మూ-కాశ్మీర్ లేక సిక్కిమ్ రాజ్యములో అమలులో లేనటువంటి శాసనమును గూర్చి ఈ చట్టములో గల ఏదేని నిర్దేశమును, ఆ రాజ్యమునకు సంబంధించి, ఆ రాజ్యములో అమలునందు తత్సమానమైన శాసనము ఏదేని ఉన్నచో, అట్టి శాసనమును గూర్చి చేసిన నిర్దేశముగా అన్వయించుకొనవలెను. జమ్మూ-కాశ్మీరు లేక సిక్కిమ్ రాజ్యమునకు విస్తరించని అనుశాసనముల విషయమున అన్వయ నియమము.

## అధ్యాయము - 2

## ప్రెస్ కౌన్సిలు యొక్క స్థాపన

కౌన్సిలు యొక్క నిగమనము.

4. (1) కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీ నుండి భారత ప్రెస్ కౌన్సిలు అను పేరుతో ఒక కౌన్సిలును స్థాపించవలెను.

(2) సదరు కౌన్సిలు, శాశ్వత ఉత్తరాధికారమును సామాన్య మొహరును గలిగి నిగమ నికాయముగా ఉండును. సదరు నిగమ నికాయముతో అది దావా వేయవచ్చును మరియు దానిపై దావా వేయబడవచ్చును.

కౌన్సిలు యొక్క ఏర్పాటు.

5. (1) కౌన్సిలు ఒక ఛైర్మను మరియు ఇరువది ఎనిమిది మంది ఇతర సభ్యులతో కూడియుండవలెను.

(2) ఛైర్మను – రాజ్యసభ సభాపతి, లోక్‌సభ అధ్యక్షుడు మరియు ఉప పరిచ్ఛేదము (6) క్రింద కౌన్సిలు యొక్క సభ్యులు ఎన్నుకొనిన వ్యక్తి – వీరితో కూడియుండిన ఒక కమిటీ నామనిర్దేశము చేసిన వ్యక్తి అయియుండవలెను. ఈ విధముగా చేసిన నామనిర్దేశము, కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో దానిని గురించి అధిసూచన చేసిన తేదీ నుండి అమలులోనికి వచ్చును.

(3) ఇతర సభ్యులకుగాను—

(ఎ) పదముగ్గురిని, విహితపరచునట్టి ప్రక్రియ ననుసరించి, శ్రమజీవి పత్రికారుల నుండి నామనిర్దేశము చేయవలెను. వీరిలో, ఆరుగురు వార్తాపత్రికల సంపాదకులయి యుండవలెను. మిగిలిన ఏడుగురు, సంపాదకులు కానటువంటి శ్రమజీవి పత్రికారులై యుండవలెను. అయినప్పటికినీ, భారతీయ భాషలలో ప్రచురించబడిన వార్తాపత్రికలకు సంబంధించి, అట్టి సంపాదకుల సంఖ్య మరియు సంపాదకులు కానటువంటి శ్రమజీవి పత్రికారుల సంఖ్య, క్రమంగా ముగ్గురికి మరియు నలుగురికి తక్కువ కాకుండా ఉండవలెను;

(బి) ఆరుగురిని, విహిత ప్రక్రియ ననుసరించి, వార్తాపత్రికల వ్యాపారమును సొంతముగా కలిగియున్న లేక దానిని కొనసాగించుచున్న వ్యక్తులలో నుండి నామనిర్దేశము చేయవలెను. అయినప్పటికినీ, దీనివల్ల పెద్ద వార్తాపత్రికలు, మధ్యరకం వార్తాపత్రికలు మరియు చిన్న వార్తాపత్రికల యొక్క ప్రతియొక వర్గము నుండి ఇద్దరు ప్రతినిధులుండవలెను;

(సి) ఒకరిని, విహిత ప్రక్రియ ననుసరించి, వార్తాసంస్థల నిర్వాహకులైన వ్యక్తులలో నుండి నామనిర్దేశము చేయవలెను;

(డి) ముగ్గురు వ్యక్తులు, విద్యా, విజ్ఞాన శాస్త్రము, న్యాయ శాస్త్రము, సాహిత్యము మరియు సంస్కృతికి సంబంధించి, వాటిలో ప్రత్యేక పరిజ్ఞానము గాని వ్యావహారికానుభవము గాని కలిగిన వారై యుండవలెను. వారిలో క్రమంగా, ఒకరిని విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషను, ఒకరిని భారతీయ బార్ కౌన్సిలు, మరియు ఒకరిని సాహిత్య అకాడమీ నామనిర్దేశము చేయవలెను.

(ఇ) అయిదుగురు పార్లమెంటు సభ్యులు—వారిలో ముగ్గురిని లోక్‌సభ సభ్యులలో నుండి అధ్యక్షుడు నామనిర్దేశము చేయవలెను. మరియు ఇద్దరిని, రాజ్యసభ సభ్యులలో నుండి సభాపతి నామనిర్దేశము చేయవలెను:

అయితే, ఏదైనా వార్తాపత్రిక వ్యాపారము సొంతముగా కలిగియున్న లేక అట్టి దానిని కొనసాగించుచున్న ఏ శ్రామిజీవి పత్రికారుడైనను ఖండము (ఎ) క్రింద నామనిర్దేశమునకు అర్హుడుకాడు;

అంతేగాక, నామనిర్దేశము చేయబడిన వ్యక్తులలో ఒకరికన్న ఎక్కువ మంది హితము గల వ్యక్తులు ఒకే నియంత్రణ లేక నిర్వహణ క్రింద గల ఏదైనా వార్తాపత్రికయందు గాని వార్తాపత్రికల సముదాయమునందు గాని లేకుండు నట్లుగా ఖండము (ఎ) మరియు ఖండము (బి) క్రింది నామనిర్దేశములు జరుగ వలెను.

విశదీకరణ:- ఖండము (బి) నిమిత్తము, "వార్తాపత్రిక"ను--

(i) ప్రతియొక సంచికను దాని ముద్రణలన్నిటి మొత్తము సర్క్యులేషను యేబదివేల ప్రతులకు మించియున్నచో "పెద్ద వార్తాపత్రిక"గా భావించవలెను.

(ii) ప్రతియొక సంచికను దాని ముద్రణలన్నిటి మొత్తము సర్క్యులేషను పదిహేను వేలకు మించి యేబదివేల ప్రతులకు మించకున్నచో, "మధ్యరకం వార్తాపత్రిక"గా భావించవలెను;

(iii) ప్రతియొక సంచికను దాని ముద్రణలన్నిటి మొత్తము సర్క్యులేషను పదిహేనువేల ప్రతులకు మించకున్నచో, "చిన్న వార్తాపత్రిక"గా భావించ వలెను.

(4) ఉపపరిచ్ఛేదము (3) యొక్క ఖండము (ఎ), ఖండము (బి) లేక ఖండము (సి) క్రింద ఏదైనా నామనిర్దేశము చేయుటకు పూర్వము, మొదటి కౌన్సిలు విషయములో కేంద్ర ప్రభుత్వము మరియు ఏదేని తదుపరి కౌన్సిలు విషయములో పూర్వపు కౌన్సిలు యొక్క పదవిని విరమించుచున్న ఛైర్మను, విహిత రీతిలో, మొదటి కౌన్సిలు విషయములో కేంద్ర ప్రభుత్వము మరియు తదుపరి కౌన్సిళ్ల విషయములో స్వయముగా అదే కౌన్సిలు ఈ విషయములో అధిసూచించు నట్టి సదరు ఖండము (ఎ), ఖండము (బి) లేక ఖండము (సి)లో పేర్కొనిన వర్గముల వ్యక్తుల యొక్క అట్టి అసోసియేషన్ల నుండి నామనిర్దేశము చేయబడు సభ్యుల సంఖ్యకు రెండింతలు ఎక్కువ పేర్లుగల జాబితాలను కోరవచ్చును:

అయితే, సదరు ఖండము (సి)లో పేర్కొనినట్టి వర్గపు వ్యక్తుల అసోసియేషను ఏదియు లేనియెడల, పైన తెలిపినట్లుగా అధిసూచితమగునట్టి వార్తాసంస్థల నుండి పేర్ల జాబితాలను కోరవచ్చును.

(5) కేంద్ర ప్రభుత్వము, ఉపపరిచ్ఛేదము (3) క్రింద సభ్యులుగా నామనిర్దేశితులైన వ్యక్తుల పేర్లను రాజపత్రములో అధిసూచించవలెను. మరియు అట్టి ప్రతియొక నామనిర్దేశము, అధిసూచించబడిన తేదీ నుండి అమలులోనికి వచ్చును.

(6) ఉపపరిచ్ఛేదము (5) క్రింద అధిసూచింపబడిన కౌన్సిలు యొక్క సభ్యులు విహిత ప్రక్రియ ననుసరించి, తమలో నుండి ఒక వ్యక్తిని ఉపపరిచ్ఛేదము (2)లో పేర్కొనిన కమిటీకి సభ్యునిగా ఎన్నుకొనవలెను. అట్టి ఎన్నిక నిమిత్తము జరుగు కౌన్సిలు సభ్యుల సమావేశమునకు వారు తమలో నుండి ఎంపిక చేసిన వ్యక్తి అధ్యక్షత వహించవలెను.

సభ్యుల పదవీ కాలావధి మరియు పదవీ విరమణ.

6. (1) ఈ పరిచ్ఛేదములోని నిబంధనలు వేరు విధముగా ఉన్ననే తప్ప, ఛైర్మను మరియు ఇతర సభ్యులు మూడు సంవత్సరముల కాలావధిపాటు పదవి యందుండవలెను:

అయితే, ఛైర్మను, 5వ పరిచ్ఛేదములోని నిబంధనల ననుసరించి కౌన్సిలు తిరిగి ఏర్పాటగు వరకు గాని అరు మాసముల కాలావధిపాటు గాని, ఇందులో ఏది ముందు జరుగునో అంతవరకు, అట్టి పదవియందు కొనసాగవలెను.

(2) 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) లోని ఖండము (ఎ), ఖండము (బి) లేక ఖండము (సి) క్రింద సభ్యుడిగా నామనిర్దేశము చేయబడిన వ్యక్తి 14వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) నిబంధనల క్రింద అభిశంసితుడైనయెడల, అతడు కౌన్సిలు సభ్యుడుగా నుండుట ఆగిపోవును.

(3) 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) లోని ఖండము (ఇ) క్రింద నామనిర్దేశితుడైన సభ్యుని పదవీ కాలావధి, అతడు ఏ సదనము నుండి నామ నిర్దేశితుడైనాడో ఆ సదనములో సభ్యుడుగా ఉండుట ఆగిపోయిన వెంటనే అంతమై పోవును.

(4) ఏ సభ్యుడైనను కౌన్సిలు అభిప్రాయములో చాలినంత కారణము ఏదియు లేకుండ కౌన్సిలు యొక్క మూడు వరుస సమావేశములకు హాజరుకానిచో, అతడు తన పదవిని ఖాళీచేసినట్లు భావించవలెను.

(5) ఛైర్మను కేంద్ర ప్రభుత్వమునకు వ్రాతమూలకమైన నోటీసు నిచ్చుట ద్వారా తన పదవికి రాజీనామా చేయవచ్చును. మరియు ఎవరైన ఇతర సభ్యుడు ఛైర్మనుకు వ్రాతమూలకమైన నోటీసు నిచ్చుట ద్వారా తమ పదవికి రాజీనామా చేయవచ్చును. అట్టి రాజీనామాను సందర్భానుసారముగా, కేంద్ర ప్రభుత్వము లేక ఛైర్మను అమోదించిన మీదట, ఛైర్మను లేక సభ్యుడు తన పదవిని ఖాళీచేసినట్లు భావించవలెను.

(6) ఉపపరిచ్ఛేదము (2), ఉపపరిచ్ఛేదము (3), ఉపపరిచ్ఛేదము (4) లేక ఉపపరిచ్ఛేదము (5) క్రింద గాని అన్యథా గాని ఏర్పడు ఏదైనా ఖాళీని, సాధ్యమైనంత త్వరలో, పదవిని ఖాళీచేసిన సభ్యుడు ఏ రీతిగా నామనిర్దేశితుడై యుండినాడో, అదే రీతిగా పూరించవలెను. మరియు అట్లు నామనిర్దేశితుడైన సభ్యుడు, తాను ఎవరి స్థానములో నామనిర్దేశితుడైనాడో ఆ సభ్యుని పదవీ కాలావధిలో మిగిలిన కాలము వరకు పదవియందుండవలెను.

(7) పదవీ విరమణచేయు సభ్యుడు ఒక పదావధికి మించకుండా తిరిగి నామనిర్దేశితుడగుటకు అర్హుడైయుండును.

7. (1) ఛైర్మను పూర్తికాలిక అధికారియైయుండును. కేంద్ర ప్రభుత్వము సబబని తలచునట్టి వేతనమును అతనికి చెల్లించవలెను; ఇతర సభ్యులు, కౌన్సిలు సమావేశములకు హాజరగుటకై విహితపరచునట్టి బత్తెములను లేక ఫీజును పొంద వలెను.

సభ్యుల సేవా షరతులు.

(2) ఉపపరిచ్ఛేదము (1) యొక్క నిబంధనలకు లోబడి, సభ్యుల యొక్క సేవా షరతులు విహితపరచినట్టివైయుండును.

(3) కౌన్సిలు సభ్యుని పదవి, ఆ పదవియందున్న వ్యక్తిని ఉభయ సదనములలో దేని సభ్యునిగానైనను ఎంపిక అగుటకు లేక అట్టి సభ్యునిగా ఉండుటకు నిరర్హుని చేయదని ఇందుమూలముగా ప్రఖ్యానించడమైనది.

8. (1) కౌన్సిలు, ఈ చట్టము క్రింద తను కృత్యములను నిర్వర్తించు నిమిత్తము, సాధారణ లేక ప్రత్యేక ప్రయోజనముల కొరకై తాము అవశ్యకమని భావించునట్లుగా తమ సభ్యులలో నుండి కమిటీలను ఏర్పాటు చేయవచ్చును. అట్లు ఏర్పాటయిన ప్రతి కమిటీ కౌన్సిలు తమకు అప్పగించిన కృత్యములను నిర్వర్తించ వలెను.

కౌన్సిలు యొక్క కమిటీలు.

(2) కౌన్సిలు, కౌన్సిలు యొక్క సభ్యులు కాకుండా తాము సబబని తలచునట్టి కొంతమంది ఇతర వ్యక్తులను, ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏర్పాటైన ఏదైనా కమిటీ సభ్యులుగా *సహయోజనము చేసుకొనుటకు అధికారము కలిగి యుండును.

(3) ఎవరైనా అట్టి సభ్యునికి, తాను ఏ కమిటీకి సహయోజనము చేసికొనబడినాడో ఆ కమిటీ యొక్క ఏదైనా సమావేశమునకు హాజరయి, అందు చర్చలో పాల్గొనుటకు హక్కు ఉండును. కాని ఓటు చేయుటకు హక్కు ఉండదు మరియు ఏదైన ఇతర ప్రయోజనము కొరకు అతడు సభ్యుడు కాడు.

9. కౌన్సిలు గాని దాని యొక్క ఏదైనా కమిటీ గాని, ఈ చట్టము క్రింద చేయబడిన వినియమముల ద్వారా నిబంధించబడినట్టి సమయములలోను, అట్టి స్థలములందు సమావేశము కావలెను మరియు దాని సమావేశములందు జరుగు కార్యకలాపమును గురించినట్టి ప్రక్రియా నియమములను పాటించవలెను.

కౌన్సిలు మరియు కమిటీల సమావేశములు.

10. కౌన్సిలు యొక్క ఏ కార్యము గాని, చర్యగాని కౌన్సిలులో ఏదేని ఖాళీ లేక కౌన్సిలును ఏర్పాటు చేయుటలో ఏదేని లోపము ఉన్నదను కారణమున మాత్రమే చెల్లనిదిగా భావించబడరాదు.

సభ్యులలోని ఖాళీల వలన లేక ఏర్పాటు చేయుట లోని లోపము వలన కౌన్సిలు యొక్క కార్యములు మరియు చర్యలు చెల్లనివి కాకుండుట.

11. (1) ఈ విషయమున కేంద్ర ప్రభుత్వము చేయునట్టి నియమములకు లోబడి, కౌన్సిలు ఈ చట్టము క్రింద తమ కృత్యములను సమర్థవంతముగా నిర్వర్తించుటకై ఒక కార్యదర్శిని తాము అవశ్యకమని తలంచునట్టి, ఇతర ఉద్యోగు లను నియమించవచ్చును.

కౌన్సిలు యొక్క సిబ్బంది.

(2) ఉద్యోగుల సేవా నిబంధనలు మరియు షరతులు, వినియమముల ద్వారా నిర్ధారించునట్టివిగా ఉండును.

కౌన్సిలు యొక్క ఉత్తరువులను మరియు ఇతర పత్రములను అధిప్రమాణీకరించుట.

12. కౌన్సిలు యొక్క అన్ని ఉత్తరువులను, నిర్ణయములను ఛైర్మను లేక ఈ విషయమున కౌన్సిలు ప్రాధికార మొసగిన ఎవరేని ఇతర సభ్యుడు సంతకముచేసి అధిప్రమాణీకరించవలెను మరియు కౌన్సిలు జారీచేసిన ఇతర పత్రములను కార్యదర్శి లేక ఈ విషయమున అదేరీతిగా కౌన్సిలు ప్రాధికార మొసగిన ఎవరేని ఇతర అధికారి సంతకముచేసి అధిప్రమాణీకరించవలెను.

## అధ్యాయము - 3

## కౌన్సిలు యొక్క అధికారములు మరియు కృత్యములు

కౌన్సిలు యొక్క ఉద్దేశములు మరియు కృత్యములు.

13. (1) భారతదేశములో పత్రికా స్వాతంత్ర్యమును పరిరక్షించి, వార్తా పత్రికలు మరియు వార్తాసంస్థల ప్రమాణాలను కాపాడుట మరియు వాటిని మెరుగు పరచుటకు కౌన్సిలు యొక్క ఉద్దేశములు.

(2) కౌన్సిలు, తమ ఉద్దేశ్య సాధనకై ఈ క్రింది కృత్యములను నిర్వర్తించవచ్చును, అవేవనగా:-

(ఎ) వార్తాపత్రికలు మరియు వార్తాసంస్థలు తమ స్వాతంత్ర్యమును కాపాడుకొనుటకు సహాయపడుట;

(బి) ఉన్నతమైన వృత్తి ప్రమాణాల ననుసరించి వార్తాపత్రికల కొరకును వార్తాసంస్థల కొరకును పత్రకారుల కొరకును ప్రవర్తన నియమావళిని తయారుచేయుట;

(సి) వార్తా పత్రికలు, వార్తా సంస్థలు మరియు పత్రకారుల పక్షము నుండి ప్రజల అభిరుచి మేరకు ఉన్నతమైన ప్రమాణములు పాటింపబడు నట్లును, పౌరసత్వపు హక్కులు మరియు బాధ్యతలు - ఈ రెండింటిపట్ల తగు శ్రద్ధాసక్తులను కలిగియుండునట్లును చేయుట;

(డి) పత్రికారచన వృత్తిలో నిమగ్నమైన వారందరిలోను వారి బాధ్యతను ప్రజా సేవా భావముపట్ల ఉత్సాహమును పెంపొందింపజేయుట;

(ఇ) ప్రజాహితము మరియు ప్రాముఖ్యము గల వార్తలను అంద జేయుటను వాటి వ్యాప్తిని పరిమితపరచగల ఏదేని విషయమును పునర్విలోకనము చేయుచుండుట;

(యఫ్) కేంద్ర ప్రభుత్వము తమకు నిర్దేశించినట్టి లేక ఎవరేని వ్యక్తి లేక వ్యక్తుల అసోసియేషను లేక ఏదేని ఇతర సంస్థ తమ దృష్టికి తెచ్చినట్టి కేసులతోసహా భారతదేశములోని ఏదేని వార్తాపత్రిక లేక వార్తా సంస్థ ద్వారా ఏ విదేశము మూలంగానైనను సహాయము అందిన కేసులను పునర్విలోకనము చేయుచుండుట:

అయితే, ఈ ఖండములో నున్నదేదియు, భారతదేశములోని వార్తా పత్రిక లేక వార్తా సంస్థ ద్వారా ఏ విదేశము మూలంగానైనను సహాయము అందిన ఏదైన కేసుపై కేంద్ర ప్రభుత్వము తాము సబబని తలచునట్టి ఏదేని ఇతర రీతిలో వ్యవహరించుట నుండి నివారించదు;

(జి) భారతదేశములోని విదేశీ రాజ్యపు ఏదేని రాయబారి కార్యాలయము గాని ఇతర ప్రతినిధి గాని వెలువరించిన వాటితో సహా విదేశీ వార్తాపత్రికలను, వాటి సర్క్యులేషను మరియు వాటి ప్రభావమును గురించిన అధ్యయనము చేపట్టుట.

విశదీకరణ:– ఈ ఖండము నిమిత్తము "విదేశీ రాజ్యము" అను పదబంధము సివిలు ప్రక్రియా స్మృతి, 1908 యొక్క 87–ఏ పరిచ్ఛేదములో దానికి యివ్వబడిన అర్థమునే కలిగియుండును; 1908 లోని 5.

(హెచ్) వార్తాపత్రికలను తీయుట లేక ప్రచురించుట లేక వార్తా సంస్థలలో నిమగ్నమైన అన్ని తరగతుల వ్యక్తుల మధ్య సక్రమమైన కృత్య సంబంధములను పెంపొందించుట:

అయితే, ఈ ఖండములో నున్నదేదియు పారిశ్రామిక వివాదముల చట్టము, 1947 ఏ వివాదములకు వర్తించునో అట్టి వివాదములను గురించిన ఏవేని కృత్యములను కౌన్సిలుకు ఒసగినట్లు భావించరాదు;

(ఐ) పత్రికా స్వాతంత్ర్యముపై ప్రభావముండగల వార్తాపత్రికలు మరియు వార్తాసంస్థల స్వామ్యము యొక్క కేంద్రీకరణ లేక ఇతర దృక్పథములకు తావొసగగల ఘటనలపట్ల నిఘా వేసియుంచుట;

(జె) కౌన్సిలుకు అప్పగింపబడునట్టి అధ్యయనములను చేపట్టుట మరియు కేంద్ర ప్రభుత్వము నిర్దేశించిన ఏదైన విషయముపై తమ అభిప్రాయమును వెలిబుచ్చుట;

(కె) పై కృత్యములను నిర్వహించుటలో ఆనుషంగికము లేక సహాయభూతమగునట్టి ఇతర కార్యములనొనరించుట.

14. (1) కౌన్సిలుకు చేయబడిన ఫిర్యాదు అందినమీదట గాని అన్యథాగాని, ఏదేని వార్తాపత్రిక లేక వార్తా సంస్థ పత్రికారులకు సంబంధించిన సదాచారమునకు లేక ప్రజల అభిరుచి ప్రమాణములకు విరుద్ధముగా అపరాధము చేసినదని గాని లేక ఎవరేని సంపాదకుడు గాని శ్రమజీవి పత్రికారుడు గాని వృత్తిపరంగా ఏదైన దుర్వర్తనకు పాల్పడినాడని గాని విశ్వసించుటకు కారణముండినయెడల, అది వార్తా పత్రికకు లేక వార్తాసంస్థకు, సంబంధిత సంపాదకునికి లేక పత్రికారుకు ఆకర్ణింపబడుటకు అవకాశము యిచ్చిన పిమ్మట, ఈ చట్టము క్రింద చేయబడిన వినియమముల ద్వారా నిబంధించినట్టి రీతిలో పరిశీలన జరుపవచ్చును. మరియు ఆ వార్తా పత్రికకు, వార్తా సంస్థకు, సంపాదకునికి లేక జర్నలిస్టుకు హెచ్చరిక చేయుట, మందలించుట లేక అధిశంసన చేయుట అవసరమని అది తృప్తిచెందినచో, కౌన్సిలు వ్రాసియుంచబడు కారణమునుబట్టి అట్లు చేయవచ్చును లేక ఆ సంపాదకుని యొక్క లేక సందర్భానుసారముగ ఆ పత్రికారుని ప్రవర్తనను ఆమోదించకపోవచ్చును: అధిశంసన చేయు అధికారము.

అయితే, ఏదేని పరిశీలన జరుపుటకు చాలినంత కారణములేదని ఛైర్మను అభిప్రాయపడినచో, కౌన్సిలు ఫిర్యాదును సంజ్ఞానము చేయనక్కరలేదనవచ్చును.

(2) ప్రజాహితము దృష్ట్యా కౌన్సిలు ఏదేని వార్తాపత్రికలో తాము సబబని తలంచునట్టి రీతిలో, ఏ వార్తాపత్రిక లేక వార్తాసంస్థ, అందులో పనిచేయుచున్న

సంపాదకునిపై లేక పత్రికారుపై ఈ పరిచ్ఛేదము క్రింద ఏదేని పరిశీలన జరుగుచున్నచో అట్టి వార్తాపత్రిక, వార్తాసంస్థ, ఆ సంపాదకుని లేదా పత్రికారు పేరుతో సహా, అట్టి ఏదేని పరిశీలనా వివరములను ప్రచురించుట ఆవశ్యకమని లేదా ఉపయుక్తమని అభిప్రాయపడినచో, అది ఆ విధముగా ప్రచురించవలెనని ఆ వార్తాపత్రికను కోరవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (1)లో నున్నదేదియు, ఏ విషయమును గురించి న్యాయస్థానములో ఏదేని చర్య పెండింగులో ఉన్నదో అట్టి ఏదైనా విషయముపై పరిశీలన జరుపుటకు కౌన్సిలుకు అధికారమిచ్చునదిగా భావించరాదు.

(4) ఉపపరిచ్ఛేదము (1) లేక సందర్భానుసారముగ ఉపపరిచ్ఛేదము (2) క్రింద కౌన్సిలు యొక్క ఏదేని నిర్ణయము అంతిమమైనదగును. మరియు అది ఏ న్యాయస్థానమందును ప్రశ్నింపబడరాదు.

కౌన్సిలు యొక్క సాధారణ అధికారములు. 1908 లోని 5.

15. (1) ఈ చట్టము క్రింద కౌన్సిలు తమ కృత్యములను నిర్వర్తించుటకు గాని ఏదేని పరిశీలన జరుపుటకు గాని, ఈ క్రింది విషయములకు సంబంధించి, సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద ఏదైనా దావాను విచారించునపుడు ఒక సివిలు న్యాయస్థానమునందు నిహితమైయుండునట్టి అధికారములనే భారతదేశమందు అంతటా కౌన్సిలు కలిగియుండును. ఆ విషయములు ఏవనగా:-

(ఎ) వ్యక్తులను సమనుచేసి హాజరగునట్లు చేయుట మరియు ప్రమాణము చేయించి వారిని పరీక్షించుట;

(బి) దస్తావేజులను ప్రకటీకరించుమని కోరి, వాటిని తనిఖీ చేయుట;

(సి) అఫిడవిట్లపై సాక్ష్యము తీసికొనుట;

(డి) ఏదేని న్యాయస్థానము లేక కార్యాలయము నుండి ఏదేని పబ్లికు రికార్డును గాని దాని ప్రతులను గాని అభ్యర్థించుట;

(ఇ) సాక్షులను గాని దస్తావేజులను గాని పరీక్షించు నిమిత్తము కమీషన్లను జారీచేయుట;

(యఫ్) విహితపరచబడునట్టి ఏదైన ఇతర విషయము.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో నున్నదేదియు, ఏదైన వార్తాపత్రికను, వార్తా సంస్థను, సంపాదకుడిని లేక పత్రికారును ఆ వార్తాపత్రిక ప్రచురించిన లేక ఆ వార్తా సంస్థ, సంపాదకుడు లేక పత్రికారుకు అందిన లేక రిపోర్టు చేసిన ఏదేని వార్త లేక సమాచారము యొక్క ఆధారమును వెల్లడించవలెనని బలవంతము చేయునదిగా భావించరాదు.

1860 లోని 45.

(3) కౌన్సిలు జరిపిన ప్రతియొక పరిశీలనను, భారత శిక్షా స్మృతి యొక్క 193 మరియు 228 పరిచ్ఛేదముల భావపరిధిలోని న్యాయిక చర్యగా భావించవలెను.

(4) కౌన్సిలు, తమ ఉద్దేశ్యములను నెరవేర్చు లేక ఈ చట్టము క్రింద ఏవేని తమ కృత్యములను నిర్వర్తించు నిమిత్తము, ఆవశ్యకమని తలచినచో ప్రభుత్వముతో సహా ఏదైన ప్రాధికార సంస్థ యొక్క ప్రవర్తనను కించపరచకుండ

ఏదేని తమ నిర్ణయములలో గాని రిపోర్టులలో గాని తాను సబబని తలచునట్టి పరిశీలనలు జరుపవచ్చును.

16. (1) కౌన్సిలు, ఈ చట్టము క్రింద తను కృత్యములను నిర్వర్తించు నిమిత్తము, రిజిస్ట్రీకృత వార్తాపత్రికల నుండి మరియు వార్తా సంస్థల నుండి విహితపరచునట్టి రేట్ల చొప్పున మరియు అట్టి రీతిలో అట్టి ఫీజులను వసూలు చేయవచ్చును. మరియు వివిధ వార్తాపత్రికలకు వాటి సర్క్యులేషన్, తదితర విషయములను దృష్టియందుంచుకొని వివిధ రేట్లను విహితము చేయవచ్చును. ఫీజుల వసూలు.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద కౌన్సిలుకు చెల్లించవలసిన ఏదేని ఫీజును, భూమిశిస్తు బకాయివలె వసూలు చేయవచ్చును.

17. కేంద్ర ప్రభుత్వము, ఈ విషయమున పార్లమెంటు శాసనము ద్వారా తగు వినియోజనము చేసిన పిమ్మట, ఈ చట్టము క్రింద కౌన్సిలు తను కృత్యములను నిర్వర్తించుటక్కై అవశ్యకమని కేంద్ర ప్రభుత్వము భావించునట్టి మొత్తములను కౌన్సిలుకు గ్రాంట్ల రూపమున చెల్లించవచ్చును. కౌన్సిలుకు చెల్లింపులు.

18. (1) కౌన్సిలుకు తను సొంత నిధి ఒకటి ఉండవలెను. అది వసూలు చేసిన ఫీజులను కేంద్ర ప్రభుత్వము ఆయా సమయములందు దానికి చెల్లించునట్టి మొత్తములన్నింటినీ మరియు ఏదేని ప్రాధికార సంస్థ గాని ఎవరేని వ్యక్తిగాని దానికిచ్చిన గ్రాంట్లను, అడ్వాన్సులను ఆ నిధిలో జమకట్టవలెను మరియు కౌన్సిలు తమ చెల్లింపులన్నిటినీ ఆ నిధి నుండి చెల్లించవలెను. కౌన్సిలు యొక్క నిధి.

(2) నిధికి చెందిన డబ్బంతయు, కేంద్ర ప్రభుత్వ ఆమోదమునకు లోబడి, కౌన్సిలు నిర్ణయించునట్టి బ్యాంకులో డిపాజిటు చేయవలెను లేక అట్టి రీతిలో పెట్టుబడి పెట్టవలెను.

(3) కౌన్సిలు, ఈ చట్టము క్రింద తను కృత్యములను నిర్వర్తించుటక్కై తాము సబబని తలచునట్టి మొత్తములను ఖర్చు పెట్టవచ్చును మరియు అట్టి మొత్తములను కౌన్సిలు నిధి నుండి చెల్లించవలసిన వ్యయముగా పరిగణించవలెను.

19. కౌన్సిలు, ప్రతి సంవత్సరము విహితపరచునట్టి ప్రరూపములోను అట్టి సమయమున, ఆ తరువాత రాబోవు ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి, అంచనా వేసిన రాబడులు మరియు వ్యయములను వివరించుచు ఆదాయ వ్యయ పట్టికను తయారుచేయవలెను. మరియు దాని ప్రతులను కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను. ఆదాయ వ్యయ పట్టిక.

20. కౌన్సిలు, ప్రతి సంవత్సరమునకు ఒకసారి విహితపరచునట్టి ప్రరూపములోను, అట్టి సమయమునందు, గత సంవత్సరము జరిగిన తమ కార్యకలాపముల సంక్షిప్త వివరణను మరియు వార్తాపత్రికలు మరియు వార్తా సంస్థల ప్రమాణములు మరియు వాటిని భంగపరచుచున్న సంగతులను గురించిన వివరణను పొందుపరచుచూ వార్షిక రిపోర్టు నొకదానిని తయారుచేసి, వాటి ప్రతులను 22వ పరిచ్ఛేదము క్రింద విహితపరచిన రీతిలో ఆడిటుచేసిన లెక్కల వివరణితోపాటుగా కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను. ప్రభుత్వము వాటిని పార్లమెంటు యొక్క ఉభయ సదనముల సమక్షమున ఉంచునట్లు చేయవలెను. వార్షిక నివేదిక.

మధ్యకాలీన రిపోర్టులు·

21· 20వ పరిచ్ఛేదపు నిబంధనలకు భంగము వాటిల్లకుండా కౌన్సిలు, సంవత్సర కాలములో ఎప్పుడైనను ప్రజా ప్రాముఖ్యము గలవనియు భావించునట్టి ఆ సంవత్సరములో తను కార్యకలాపముల సంక్షిప్త వివరణను పొందుపరచుచు రిపోర్టు నొకదానిని తయారుచేసి, వాటి ప్రతులను కేంద్ర ప్రభుత్వమునకు పంప వలెను· ప్రభుత్వము వాటిని పార్లమెంటు యొక్క ఉభయ సదనముల సమక్షమున ఉంచునట్లు చేయవలెను·

లెక్కలు, ఆడిటు·

22· కౌన్సిలు యొక్క లెక్కలు, భారత కంప్ట్రోలరు మరియు ఆడిటరు-జనరలుతో సంప్రదించి, విహితపరచినట్టి రీతిలో నిర్వహించబడవలెను మరియు ఆడిటు చేయబడవలెను·

## అధ్యాయము - 4

## వివిధ విషయములు

సద్భావముతో తీసుకొనిన చర్యకు రక్షణ·

23· (1) ఈ చట్టము క్రింద సద్భావముతో దేనినైనను చేసినందుకు లేక చేయుటకు ఉద్దేశించినందుకు కౌన్సిలుపై గాని దాని యొక్క సభ్యునిపై గాని లేదా కౌన్సిలు ఆదేశము క్రింద వ్యవహరించుచున్న ఏ వ్యక్తిపై గాని దావా లేదా ఇతర శాసనబద్ధ చర్య ఏదియు ఉండదు·

(2) ఏదేని వార్తాపత్రికలో కౌన్సిలు ప్రాధికారము క్రింద ఏదేని విషయమును ప్రచురించుటకు సంబంధించి, అట్టి వార్తాపత్రికపై దావా లేక ఇతర శాసనబద్ధ చర్య ఏదియు ఉండదు·

సభ్యులు మొదలైన వారు పబ్లికు సేవకులైయుండుట· 1860 లోని 45·

24· కౌన్సిలు యొక్క ప్రతియొక సభ్యుడ్ని మరియు కౌన్సిలు నియమించిన ప్రతియొక అధికారిని లేక ఇతర ఉద్యోగిని భారత శిక్షా స్మృతి యొక్క 21వ పరిచ్ఛేదము భావపరిధిలో ఒక పబ్లికు సేవకుడిగ భావించవలెను·

నియమములు చేయుటకు అధికారము·

25· (1) కేంద్ర ప్రభుత్వము, ఈ చట్ట ప్రయోజనములను నెరవేర్చుటకై, రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములు చేయవచ్చును:

అయితే, కౌన్సిలు స్థాపితమైయున్నపుడు కౌన్సిలుతో సంప్రదించకుండా ఎట్టి నియమములు చేయబడరాదు·

(2) ప్రత్యేకించి, మరియు పైన తెలిపిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము వాటిల్లకుండాను అట్టి నియమములలో ఈ క్రింది విషయములన్నింటి కొరకైనను, వాటిలో వేటి కొరకైనను నిబంధనలు చేయవచ్చును; అవేవనగా:-

(ఎ) 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) లోని ఖండము (ఎ), (బి) మరియు (సి)ల క్రింద కౌన్సిలు యొక్క సభ్యుల నామనిర్దేశమునకు ప్రక్రియ;

(బి) 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) క్రింద పేర్ల జాబితాలను కోరవలసిన రీతి;

(సి) 5వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (6) క్రింద ఆ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (2)లో పేర్కొనిన కమిటీ యొక్క సభ్యుని ఎన్నికకు ప్రక్రియ;

(డి) కౌన్సిలు సమావేశములకు హాజరగు నిమిత్తము కౌన్సిలు సభ్యు లకు చెల్లించవలసిన భత్యములు లేక ఫీజు, మరియు 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛే దములు (1), (2) క్రింద అట్టి సభ్యుల ఇతర సేవా షరతులు;

(ఇ) 11వ పరిచ్ఛేదము క్రింద కౌన్సిలు యొక్క కార్యదర్శి మరియు ఇతర ఉద్యోగుల నియామకము;

(ఎఫ్) 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) యందలి ఖండము (ఎఫ్)లో పేర్కొనిన విషయములు;

(జి) 16వ పరిచ్ఛేదము క్రింద కౌన్సిలు వసూలు చేయదగు ఫీజుల రేట్లు;

(హెచ్) క్రమశః పరిచ్ఛేదములు 19 మరియు 20ల క్రింద కౌన్సిలు తయారు చేయవలసిన ఆదాయ, వ్యయ పట్టిక మరియు వార్షిక రిపోర్టు యొక్క ప్రరూపము మరియు ఎప్పటిలోగా తయారు చేయవలెనో ఆ సమయము;

(ఐ) 22వ పరిచ్ఛేదము క్రింద కౌన్సిలు యొక్క లెక్కలు నిర్వహించ వలసిన రీతి మరియు ఆడిటు చేయించవలసిన రీతి.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతి నియమమును దానిని చేసిన పిమ్మట వేలయినంత శీఘ్రముగా పార్లమెంటు అధివేశనములో నున్నప్పుడు మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచ వలెను. ఆ ముప్పది దినములు ఒకే అధివేశనములో గాని రెండు లేక అంతకెక్కువ వెనువెంటనే వచ్చు అధివేశనములలో గాని చేరియుండవచ్చును; మరియు పైన చెప్పిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వము ఆ నియమములో ఏదైన మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ నియమము చేయబడరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును. లేక సందర్భాను సారముగ ప్రభావరహితమైయుండును. అయినప్పటికినీ, ఆ నియమమునందలి ఏదేని అట్టి మార్పుగాని రద్దుగాని అంతకుపూర్వము ఆ నియమము క్రింద చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

26. (1) కౌన్సిలు ఈ చట్టమునకు గాని దాని క్రింద చేయబడిన నియమములకు గాని అననుగుణముగా లేకుండా, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఈ క్రింది వాటి కొరకు వినియమములు చేయవచ్చును; అవేవనగా— వినియమములు చేయుటకు అధికారము.

(ఎ) 9వ పరిచ్ఛేదము క్రింద కౌన్సిలు యొక్క లేక దాని ఏదేని కమిటీ యొక్క సమావేశములను క్రమబద్ధము చేయుట మరియు ఆ సమావేశములందు కార్యకలాపమును నిర్వహించవలసిన ప్రక్రియ;

(బి) 11వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద కౌన్సిలు నియమించిన ఉద్యోగుల సేవా నిబంధనలను మరియు షరతులను నిర్దిష్టపరచుట;

(సి) ఈ చట్టము క్రింద ఏదేని పరిశీలనను జరుపు రీతిని క్రమబద్ధము చేయుట;

(డి) కౌన్సిలు, తాను విధించుట సబబని తలచునట్టి షరతులకు లోబడి, 18వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద తన యొక్క అధికారములను వేటి న్నైనను ఛైర్మనుకు గాని కార్యదర్శికి గాని ప్రత్యాయోజనము చేయుట;

(ఇ) ఈ చట్టము క్రింది వినియమముల ద్వారా నిబంధన చేయవలసి నట్టి ఏదేని ఇతర విషయము:

అయితే, ఖండము (బి) క్రింద చేయు వినియమములను, కేంద్ర ప్రభుత్వ పూర్వామోదముతో మాత్రమే చేయవలెను.

(2) కేంద్ర ప్రభుత్వముచే, ఈ చట్టము క్రింద చేయబడిన ప్రతి వినియమమును దానిని చేసిన పిమ్మట వీలయినంత శీఘ్రముగా పార్లమెంటు అధివేశనములోనున్నప్పుడు మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచునట్లు చేయవలెను. ఆ ముప్పది దినములు ఒకే అధివేశనములో గాని రెండు లేక అంతకెక్కువ వెనువెంటనే వచ్చు అధివేశనము లలో గాని చేరియుండవచ్చును; మరియు పైన చెప్పబడిన అధివేశనము లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెనువెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ వినియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయ సదనములు అంగీకరించినచో లేక ఆ వినియమము చేయబడరాదని ఉభయ సదనములు అంగీకరించినచో, అటు పిమ్మట ఆ వినియమము అట్లు మార్పు చేయబడిన రూపములో మాత్రమే ప్రభావము కలిగి యుండును లేక సందర్భానుసారముగా ప్రభావరహితమ్మైయుండును. అయినప్పటికిన్నీ, ఆ వినియమమునందలి ఏదేని అట్టి మార్పుగాని రద్దుగాని అంతకుపూర్వము ఆ వినియమము క్రింద చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

కె.ఎల్. మోహన్ పూరియ,
కార్యదర్శి, భారత ప్రభుత్వము.